దినపత్రిక తొలి సమయం

శనివారం , 13 - 12 -2025

## ఆదరించండి.. అభివృద్ధి చేస్తా : వజ్జా ఈశ్వరి

### ప్రచారంలో దూసుకుపోతున్న సిపిఐ పార్టీ సర్పంచ్ అభ్యర్థి





**తొలిసమయం, లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 12 :**
చాతకొండ గ్రామ ప్రజలు తనని ఆదరించి ఉంగరం గుర్తుకు ఓటేసి ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే చాతకొండ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని సిపిఐ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వజ్జా ఈశ్వరి అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆశీస్సులతో గ్రామానికి అధిక నిధులు తీసుకొచ్చి గ్రామంలో గత పాలకవర్గం చేయని, మిగిలిన పనులను పూర్తి చేసి గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని శుక్రవారం జరిగిన ప్రచారంలో గ్రామప్రజలకు హామీ ఇచ్చారు. పంచాయతీ బరిలో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూనంనేని సాంబశివరావు ఆశీస్సులతో చాతకొండ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు తాను అహర్నిశలు కష్టపడి గ్రామంలో మిగిలిపోయిన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులతో పాటు, అర్హులైన వారికి పెన్షన్స్, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాలకు పావలా వడ్డీకే రుణాలు ఇప్పించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. యువతీ యువకులకు ఆయా కులాల కార్పొరేషన్ రుణాలను ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలోని సమస్యలను తీర్చేందుకు అధికారులతో సమన్వయం చేసుకొని గ్రామాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో పంచాయతీ బరిలో నిలిచిన అభ్యర్థులతో పాటుగా, గ్రామ పెద్దలు, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారుల ముసుగులో బలవంతపు వసూళ్లు

### నిందితుల అరెస్టు . ఎస్సై జి.ఉపేందర్



**తొలి సమయం తొర్రూరు డిసెంబర్ 12.**
గురువారం 11.12.2025 సాయంత్రం 4.30 గంటలకి ధరావత్ ఆనంద్, ములుగు నివాసి, పోచంపల్లి గ్రామం, పెద్ద వంగరలో తన బంధువుల ఇంటికి.వెళ్లే,క్రమంలో,పాలకేంద్రం దగ్గర ఆగి అక్కడి వైన్ షాప్ లో లిక్కర్ కొనుక్కొని తన కారులో వెళ్తుండగా, ముగ్గురు వ్యక్తులు పోలీస్ సైరన్ ఉన్న కారులో వారిని వెంబడించి, దారి మధ్యలో అడ్డగించి వారిని మేము ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులమని, కారును చెక్ చేసి, కారులోని మద్యం పట్టుకొని ఇప్పుడు మీ మీద కేసు అవుతుందని, లక్ష రూపాయలు ఇస్తేనే మిమ్మల్ని వదులుతామని బెదిరించారు. ఆ క్రమంలో ధరావత్ ఆనంద్ మరియు డ్రైవర్ కుమార్ ను అతని కారును బంధించగా ఇతను బెదిరిపోయి వాళ్ల బామ్మర్ది దగ్గర అప్పటికప్పుడు ఒక లక్ష రూపాయలను సర్దుబాటు చేసి, వీరికి ఇచ్చి కారును అతని డ్రైవర్ను విడిపించుకున్నారు. ముగ్గురు వ్యక్తులలో ఒకతను సివిల్ డ్రెస్ లో ఉండగా మిగతా ఇద్దరూ అయ్యప్ప స్వామి మాలలో ఉన్నారు. నిందితులు వాడిన కారును బట్టి వారిలో ఒకరూ జాటోత్ ఉపేందర్ సింగ్, తండ్రి: భద్రు, కేశ్యతండా ,పెద్దమంగ్యా తండా గ్రామం(వెలికట్టే) తొర్రూరు మండలం, ఇతను సిగ్నేచర్ డిజిటల్ స్టూడియో యాంకర్ గా పనిచేస్తున్నాడు, జర్నలిస్టును అని చెప్పుకొని తిరుగుతు బల వంతపు వసూళ్లు చేస్తూ చివరకు అతన్ని గుర్తించి, గురువారం రాత్రి అతన్ని వాళ్ళ ఇంటి వద్ద పట్టుకుని అరెస్టు చేయునైనది. అతని వద్దనుండి నేరానికి వాడిన కారును బాధితుల దగ్గర నుండి వసూలు చేసిన రూపాయలలో ఇతను తీసుకున్న రూపాయలు 50,000 అతని సెల్ ఫోన్ స్వాధీనం చేసుకోనైనది .ఇతని నేరం ఒప్పుకోలు మేరకు మిగతా ఇద్దరి నేరస్తుల్లో ఒకరు ఒక ప్రముఖ వార్త పత్రికలో తొర్రూర్ విలేకరిగా మరోతను ఒక ప్రముఖ న్యూస్ ఛానల్ తొర్రూర్ రిపోర్టర్గా గుర్తించినైనది త్వరలోనే వారిని పట్టుకుని కోర్టు ముందు ప్రవేశపెడతామనీ తొర్రూరు ఎస్సై జి.ఉపేందర్ తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ భేష్

### రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం ముందుకు

### సాగుతుంది జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**తొలి సమయం, మహబూబాబాద్ డిసెంబర్ 12 :**





జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకొని ముందుకు సాగుతుందని ఇప్పటి వరకు సహకార ( 172) ఐకెపి (74) గిరిజన కార్పొరేషన్ (13) మెప్మా (1) మొత్తం (260) కేంద్రాల ద్వారా 93 వేల 67 టన్నుల ధాన్యం కొనుగోలను చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, అందుకు సంబంధించి రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి ప్రభుత్వం నుండి (డబ్బులు) పేమెంట్ త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ వెంట వెంటనే వారి వారి ఖాతా లలో డబ్బులు జమ కావడం జరుగు తుం దన్నారు, కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేస్తూ ఉన్నారు, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, జిల్లా కేంద్రం నుండి నిత్యం ఉదయం సాయంత్రం పర్యవేక్షణ ద్వారా సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, మెప్మా, స్థానిక తహసీల్దారులు, వ్యవసాయ పౌరసరఫరాల శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పర్యవేక్షణ ద్వారా ధాన్యం కొనుగోళ్లలో ఇలాంటి సమస్యలు రాకుండా పకడ్బందీ చర్యలుతీసుకొనిముందుకు సాగుతున్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా : సర్పంచ్ అభ్యర్థిని ఆదిలక్ష్మి





**తొలిసమయం, లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 12 :**
ప్రజాసేవ చేయాలనే సంకల్పం, అభివృద్ధి చేయాలనే ఆకాంక్ష తప్ప, తమకు ఎలాంటి స్వార్థపూరిత లక్ష్యాలు లేవని, ఆశీర్వదించి అవకాశమిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభవృద్ధి చేసి చూపిస్తానని సీపీఐ పార్టీ బలపరిచిన లక్ష్మీదేవిపల్లి సర్పంచ్ అభ్యర్థిని గుడిపుడి ఆదిలక్ష్మి అన్నారు. కత్తెర గుర్తుపై పోటీ చేస్తున్న ఆదిలక్ష్మి తన ప్రచారంలో ప్రత్యర్థుల కన్నా ముందుండి దూకుడుగా దూసుకెళుతున్నారు. ఎన్నికల గుర్తుకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ చేతులు జోడించి ప్రచారం చేసే రొటీన్ పద్ధతిలో కాకుండా ప్రతి ఓటరును కలుస్తున్నారు. గ్రామానికి ఏం చేస్తా మనే విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని, పారిశుద్ధ్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని ఆమె హామీ ఇస్తూ ప్రజల మద్ధతును కూడగట్టే ప్రయత్నం చేస్తు న్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి సీపీఐ పార్టీ బలపరిచిన వార్డు సభ్యులు, సీపీఐ పార్టీ మైనార్టీ అయూబ్ ఖాన్, పాయం రమాదేవి, లక్ష్మీదేవి పల్లి సిపిఐ ఇంచార్జి గడ్డం ప్రభాకర్, గడ్డం సతీష్, షేక్ సలీం, కనకరాజు సెట్టి నగేష్, లక్ష్మీదేవీపల్లి వార్డు సభ్యులు హుమాపర్వీన్, రుక్సానా, హతీజ, అన్నపూర్ణ, అనసూర్య, ప్రమీల, సంధ్య, మైబూబా, రమీజా, కావేరి, సునీత, యాకూబ్, మోహన్, మిర్యాల రాము, అశోక్, ఇంతియాజ్, సీతమ్మ,లక్ష్మిదేవిపల్లివార్డ్ సబ్యులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాభివృద్ధి : మద్దెల సుధీర్









**తొలిసమయం, కొత్తగూడెం, డిసెంబర్ 12 :**
బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించి పల్లె ప్రగతికి బాటలు వేసిందని మద్దెల సుధీర్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా శు క్రవారం చుంచుపల్లి మండలం మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి తో కలిసి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి గ్రామాల అభివృద్ధి కోసం పలు అభివృద్ధి సంక్షేమ పథకాలతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. రైతు భరోసా, రైతు బీమా, వృద్ధులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలతో పేద ప్రజలకు అండగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మిషన్ కాకతీయ పథకంతో చెరువులను పూడిక తీసి భూగర్భ జలాలు పెంచేందుకు కృషి చేసిందని తెలిపారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో మిషన్ భగీరథ పథకంతో ప్రతి ఇంటికి తాగునీరు అందించి, స్వచ్ఛ గ్రామాల ఏర్పాటుకు బీఆర్ఎస్ శ్రీకారం చుట్టిందని అన్నారు. రైతులకు అవసరమైన ఎరువులను, పండించిన పంటకు మద్దతు ధర కల్పించిన ఘనత బీఆర్ఎస్ కే దక్కిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆర్థికంగా ఎదిగేందుకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను బీఆర్ఎస్ ప్రవేశపెట్టిందని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పల్లె ప్రగతి అటకెక్కిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతు భరోసా కనుమరుగైందని, ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్క గ్యారెంటీ సక్రమంగా అమలు కావడం లేదని ఆరోపించారు. రైతులకు సకాలంలో ఎరువులు అందుకే తీవ్రఇబ్బందులు పడుతున్నారని, రైతుబంధు పెట్టుబడి సహాయం అందక రైతులు అప్పుల పాలవుతున్నారని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ తొర్రూరు సప్తవర్ణాల సేవలు ప్రశంసనీయం

### వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ

### షుగర్ టెస్ట్ క్యాంప్, వెల్కమ్ బోర్డుల ప్రారంభోత్సవం

### గోశాలలో గోగ్రాసం వితరణ

### వందేమాతరం ఫౌండేషన్లో విద్యార్థులకు నిత్యావసరాలు నోట్ బుక్స్ పెన్నులు అందజేత





**తొలి సమయం, తొర్రూరు, డిసెంబర్12 :**
తొర్రూరు వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో, పేదలకు, అవసరార్థులకు విస్తృతంగా,సేవలందిస్తుందనివాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ సూచనల మేరకు సప్తభరణాలు కార్యక్రమాన్ని పట్టణంలో చేపట్టినట్లు వాసవి క్లబ్ తొర్రూర్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ చెప్పారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ రామకృష్ణ 2025 సం . కు రూపొందించిన క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ ను ప్రతి ఒక్కటి వాసవి క్లబ్,వనిత,క్లబ్,క్లబ్,సభ్యుల,సహకారంతో ఈ సంవత్సరం సుమారు 10 లక్షల రూపాయల విలువ గల కార్యక్రమాలను,నిర్వహించామన్నారు. ఇందుకు సహకరించిన వారందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను అని చెప్పారు. ఇంటర్నేషనల్ అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సరము గుడ్ విల్ క్లబ్ పర్యవేక్షణలను చేపట్టానని 300 క్లబ్ గా తొర్రూర్ కు విచ్చేసి వారు చేస్తున్న కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూడడం జరిగిందని క్లబ్ వారు చేసిన ప్రతి ఒక్క సేవా కార్యక్రమం ప్రశంసనీయమని అన్నారు. తూర్పు ప్రాంతంలో వివిధ విభాగాలలో వాసవి క్లబ్ శాఖలను ఏర్పాటు చేసిన,వివిధ క్లబ్ లను అభినందించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు కోశాధికారి గోపారపు నిరంజన్ జిల్లా గవర్నర్.వేమిశెట్టి .కిషోర్ రామా ఉపేందర్,,ప్రొద్దుటూరి . గౌరీ శంకర్ తొర్రూర్ డివిజన్లోని పది వాసవి క్లబ్బుల పి ఎస్ టి లు జోన్ చైర్మన్లు, బిజ్జాల. అనిల్ కుమార్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు చిదిరాల.గీత నవీన్ కుమార్ ,ఇమ్మడి గీతారాణి,మరియు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలి

### జిల్లా ఎన్నికల ఖర్చుల నోడల్ అధికారి డిసిఓ వెంకటేశ్వర్లు



**తొలి సమయం, మహబూబాబాద్ డిసెంబర్ 12 :**
జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు జి.శ్రీనివాస్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, లతో కలసి తో సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల వివరాలను తప్పనిసరిగా సమర్పించాలని, ఎప్పటి కప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని, వాటికి సంబంధించిన రసీదు కూడా జత చేయాలని, ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు ,జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు జి.శ్రీనివాస్ సూచించారు. పెద్ద వంగర గ్రామ పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో సర్పంచి అభ్యర్థులకు ఎన్నికలు, ఖర్చులపై శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు సంబంధించిన ఖర్చు రూ.5 వేల లోపైతే నేరుగా నగదు ఇవ్వొచ్చని, అంతకు మించితే చెక్కు లేదా ఆర్టీజీఎస్ ద్వారా చెల్లించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తైన 45 రోజుల్లోగా మొత్తం లెక్కలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. నిబంధనలకు మించి అధికంగా ఖర్చు చేసినా, తప్పుడు లెక్కలు చూపినా తగిన ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. ఒక పంచాయితీలో అనుమతి తీసుకున్న వాహనంపై మరో పంచాయతీలో తిరిగితే దాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం సూచనల ప్రకారం తనిఖీల నిమిత్తం తెలిపిన తేదీల్లో అభ్యర్థులు విధిగా హాజరు కావాలని తెలిపారు. ఎంసీఎంసీ కమిటీ ద్వారా అనుమతులు తీసుకుని తీసుకోవాలని ప్రకటనల కు సంబంధించిన వ్యయాలను నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. వేణుమాధవ్ , తాసిల్దార్ వినోద్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచు విజేతలకు ఘన సన్మానం







**తొలి సమయం, వనపర్తి డిసెంబర్ 12**
గెలిచిన సర్పంచులకు శుభాకాంక్షలు,అభినందనలు తెలిపిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గౌరవ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ మొదటి విడత సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన బి.ఆర్.ఎస్ 34మంది సర్పంచులను మరియు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీకి అద్భుతమైన విజయాన్ని అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.అధికార పార్టీ అరాచకాలకు దౌర్జన్యాలకు ఎదురొడ్డి వీరోచితంగా పోరాడిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై ఉన్న వ్యతిరేకత ఈ ఎన్నికలలో ప్రస్ఫుటించిందని రాబోయేది బి.ఆర్.ఎస్ ప్రభుత్వము అని స్పష్టమైందని అన్నారు.గెలిచిన సర్పంచులు కష్టపడి పని చేసి ప్రజల మన్ననలు పొందాలని విజ్ఞప్తి చేశారు.రాబోవు ప్రభుత్వంలో అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా నాయకులు,మండల అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలి

### జిల్లా ఎన్నికల ఖర్చుల నోడల్ అధికారి డిసిఓ వెంకటేశ్వర్లు



**తొలి సమయం, మహబూబాబాద్ డిసెంబర్ 12 :**
జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు జి.శ్రీనివాస్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, లతో కలసి తో సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల వివరాలను తప్పనిసరిగా సమర్పించాలని, ఎప్పటి కప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని, వాటికి సంబంధించిన రసీదు కూడా జత చేయాలని, ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు ,జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు జి.శ్రీనివాస్ సూచించారు. పెద్ద వంగర గ్రామ పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో సర్పంచి అభ్యర్థులకు ఎన్నికలు, ఖర్చులపై శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు సంబంధించిన ఖర్చు రూ.5 వేల లోపైతే నేరుగా నగదు ఇవ్వొచ్చని, అంతకు మించితే చెక్కు లేదా ఆర్టీజీఎస్ ద్వారా చెల్లించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తైన 45 రోజుల్లోగా మొత్తం లెక్కలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. నిబంధనలకు మించి అధికంగా ఖర్చు చేసినా, తప్పుడు లెక్కలు చూపినా తగిన ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. ఒక పంచాయితీలో అనుమతి తీసుకున్న వాహనంపై మరో పంచాయతీలో తిరిగితే దాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం సూచనల ప్రకారం తనిఖీల నిమిత్తం తెలిపిన తేదీల్లో అభ్య ర్థులు విధిగా హాజరు కావాలని తెలిపారు. ఎంసీఎంసీ కమిటీ ద్వారా అనుమతులు తీసుకుని తీసుకోవాలని ప్రకటనల కు సం బంధించిన వ్యయాలను నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. వేణుమాధవ్ , తాసిల్దార్ వినోద్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు